తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

ఆదివారం 14 డిసెంబర్ 2025 | పేజీలు : 8



# సర్పంచ్ పదవి దక్కక పాయే.. డబ్బులు పాయే.. అప్పులు మిగిలే..

## అయోమయంలో ఓడిన సర్పంచ్ అభ్యర్థులు




**చండూరు డిసెంబర్ 13 (జనంసాక్షి)**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి పాలైన అభ్యర్థులు ఏం చేయాలో ..? తోచక లోలోన కుమిలి పోతున్నారు. చండూరు మండలం లో 19 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఈ మేరకు ఆయా గ్రామాల రిజర్వేషన్ బట్టి స్థానికంగా ఉంటున్న పలువురు పోటీకి సై అన్నారు.అంతేకాకుండా జీవనోపాధి నిమిత్తం ప్రాంతాల్లో ఉన్న వారు కూడా తమకు అనుకూలంగా రిజర్వేషన్లు ఏర్పడడంతో స్వగ్రామాలకు చేరి పోటీలో నిలుచున్నారు.కాంగ్రెస్ లో రెండు వర్గాలతో పాటు బీ.జే.పీ, బీ.ఆర్.ఎస్, రెబల్స్, తదితర పార్టీలకు చెందిన వారు ఈ పోటీలో ఉన్నారు. ఒక వీరంతా గెలవడానికి నామినేషన్ల గడువు పూర్తయిన నాటి నుండి మొదలుకొంటే.. పోలింగ్ రోజు పూర్తయ్యే వరకు ఖర్చులకు వెనకాడకుండా ఓటర్లను మచ్చిక చేసుకోవడంలో నిమగ్నమయ్యారు.ప్రతిరోజు మద్యం, చికెన్, బిర్యానీలు పంచడం మొదలుపెట్టారు.అందులో కొంతమందికి ఖరీదైన మందు కూడా ఉండడం విశేషం.**

ఇది ఇలా ఉంటే పోలింగ్ సమయం దగ్గర పడుతున్న కొద్ది అభ్యర్థుల ఖర్చు కూడా విపరీతంగా పెరుగుతూ.. వచ్చింది.కొంతమంది అయితే చేతిలో ఉన్న సొంత నగదు తో పాటు ఇరుగుపొరుగు ద్వారా తెచ్చిన అప్పులు కూడా సరిపోకపోవడంతో ఒంటి మీదున్న బంగారు నగలను సైతం బ్యాంకుల్లో కుదవ పెట్టడం లేదా అమ్మకాలు చేయడం లాంటివి కూడా చేశారు. ఇతర ప్రాంతాల్లో ఓటర్ల ఖర్చులకు వెనకాడ అభ్యర్థులు స్వగ్రామాలకు రప్పించుకోవడంతోపాటు ఓటు వేసి తిరిగి వెళ్లడం,మధ్యలో ఒక్కొక్క ఓటుకు రూ.1000/- రూపాయల వరకు ఇవ్వడం లాంటివి జరిగాయి. కొంతమంది అయితే పోటీతత్వం పెరిగిపోవడంతో ఓటు విలువ పరిస్థితులను బట్టి రూ.2000/- నుండి రూ.3000 వేలకు చేరింది. దీనికి అదనంగా మందు సీసాలు. ఈ లెక్కన ఒక ఇంట్లో మూడు 4 ఓట్లు ఉంటే రూ. పదివేలకు పైగా ఇచ్చిన వారు కూడా ఉన్నారు.ఇలా అనేక గ్రామాలలో ఖర్చు 10 నుండి 30 లక్షల పైబడి చేరినట్లు ఒక అంచనా. అనంతరం ఓట్ల లెక్కింపు సమయంలో వస్తున్న ఫలితాలతో ఓటమి చెందుతున్న వారంతా నిరాశతో వెళ్లిపోయారు. ఇంత ఖర్చు పెట్టినా... గెలవలేకపోయాం.. అనే బాధలో ఉంటే అనుచరులు సదరు అభ్యర్థిని ఓదార్చడం కష్టతరమైంది. అనంతరం ఎక్కడెక్కడ ఎంతెంత ఖర్చు పెట్టాం..అంటూ లెక్కలు తీస్తూ.... కంగుతిన్నారు.గెలిచిన వారిలో సంతోషాలు, ఎన్నికల్లో సర్వం పోగొట్టుకున్న వారంతా బాధల్లో ఉంటూ... తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలనే ఆందోళనలో పడిపోయారు. ఇక విజయం సాధించిన కొంతమంది ఓవైపు ఉత్సాహంతో ఉన్నప్పటికీ చేసిన ఖర్చులు భయపెడుతున్నాయి. ఖర్చుపెట్టిన డబ్బును ఎలా సంపాదించాలి..? అని కొట్టుమిట్టాడుతున్నారు.

## ఈ నెల15న ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్యాపేట (జనంసాక్షి) :**

జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఈ నెల 15న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం సూర్యాపేట యూనిట్ అధ్యక్ష , కార్యదర్శులు దండ శ్యాంసుందర్ రెడ్డి, సుదగాని నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.శరత్ మ్యాక్సీ విజన్ లేజర్ కంటి హాస్పిటల్, వరంగల్ వారి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ వైద్య శిబిరంలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పెన్షనర్లు,ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన వారు, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు, అర్హులైన రేషన్ కార్డు కలిగిన వారు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నేడే లింగంపల్లికి కేటీఆర్ రాక



**నూతనకల్ డిసెంబర్ 13 (జనంసాక్షి)**

నేడు మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు వస్తున్నట్లు బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మున్నా మల్లయ్య యాదవ్ తెలిపారు, శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ రాత్రి కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల్లో హత్యకు గురైన బి ఆర్ఎస్ సీనియర్ కార్యకర్త ఉప్పుల మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించనున్నట్లు తెలిపారు, ఇట్టి కార్యక్రమానికి జిల్లా మాజీ మంత్రి గుంతగండ్ల జగదీశ్వర్ రెడ్డి. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ తో పాటు పలువురు ముఖ్య నేతలు పాల్గొంటున్నట్లు తెలిపారు, కావున మండల పరిధిలోని బి ఆర్ ఎస్ కార్యకర్తలు. గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు. కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.



## గ్రామ సమగ్రాభివృద్ధికి కృషి చేయాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా పాత సూర్యాపేట గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన పాటి కరుణాకర్ రెడ్డి శనివారం జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావును మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందరరేగా సంకినేని వెంకటేశ్వరరావు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. గ్రామ సమగ్రాభివ ృద్ధికి క ృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఆత్మకూర్(ఎస్) మండల పార్టీ అధ్యక్షులు సంద్యాల సైదులు, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు అబ్దుల్ అబీద్, పాత సూర్యాపేట గ్రామ వార్డు మెంబర్లు రేపాకుల లింగయ్య, వరికుప్పల లింగన్న, సరసాని దామోదర్ రెడ్డి,కొడిదెల మల్లయ్య, పల్స సైదులు, బడిసెట్ల సోమయ్య, తోట్ల సైదులు, నాగరాజు, మహేష్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పటిష్ట భద్రత నడుమరెండో విడత పంచాయతీ ఎన్నికలు



2

## ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

○ఎస్పీ కె.నరసింహ



3

# పటిష్ట భద్రత నడుమరెండో విడత పంచాయతీ ఎన్నికలు

❍శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు ❍ ఊరేగింపులు, ర్యాలీలకు అనుమతి లేదు

❍దామరచర్ల లోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్

**మిర్యాలగూడ, డిసెంబర్ 13,( జనంసాక్షి):** జిల్లాలో రెండవ విడత ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ అన్నారు.శనివారం దామరచర్ల మండల కేంద్రంతో పాటు వాడపల్లి మిర్యాలగూడ మండలంలో పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి, అక్కడ భద్రత ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14న మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అడవిదేవులపల్లి, అనుముల, దామరచర్ల, మాడుగులపల్లి, మిర్యాలగూడ, నిడమనూరు, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, త్రిపురారం, వేములపల్లి మొత్తం 10 మండలాల్లోని 282 గ్రామ పంచాయితీలలో 2418 పోలింగ్ కేంద్రాలలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నా యన్నారు. ఇందుకు సంబంధించి ఎన్నికలను ప్రశాంత వాతారణంలో నిర్వహించేదుకు ప్రతి మండలానికి సుమారు 200 చొప్పున 2000 మంది పోలీస్ సిబ్బందితో, ప్రతి మండలానికి ఒక డియస్పి స్థాయి అధికారి పర్యవేక్షణలో రూట్ లుగా విభజించి ఎలాంటి సమస్యలు తలెత్తిన తక్షణమే అక్కడికి చేరుకునిని పరిష్కరించుటకు సీఐ,ఎస్.ఐ స్థాయి అధికారుల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్,స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేసి అన్ని రకాల భద్రత ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ వివరించారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యాత్మక, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి,నిఘా కట్టుదిట్టం చేయడం జరిగిందన్నారు. గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన రౌడీ షీటర్లు, ట్రబుల్ మంగ్లర్స్ ను బైండవర్ చేయడం జరిగిందని అన్నారు. గ్రామాల్లో ఎన్నికల సమయంలో ఎవరైనా ఎన్నికల ప్రక్రియకు,శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, గొడవలు, అల్లర్లు సృష్టించినా ఎట్టి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తే లేదని వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలకు కట్టుబడి ఉండాలన్నారు. ఎన్నికల సమయంలో ఒక్క సారి కేసులు నమోదు అయితే భవిష్యత్తులో అనేక ఇబ్బందులకు గురవు తారని అన్నారు.జిల్లా ప్రజలు ఎలాంటి అభద్రతా భావానికి లోను కాకుండా మీ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు. ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో



ఉంటుందని, 100 మీటర్ల వద్ద,200 మీటర్ల వద్ద ప్రత్యేక నియమ నిబంధనలు ఉంటాయని వాటిని పాటించాలన్నారు. ప్రజల అనవసరంగా గుంపులుగా ఉండరాదని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలోనికి సెల్ఫోన్స్, వాటర్ బాటిల్ లు, ఇంకు బాటిల్లు, పెన్నులు, అగ్నికి సంబంధించిన వాటికి అనుమతులు ఉండవని తెలిపారు.ఎలాంటి సమస్యలు ఉన్న దయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని కోరారు.ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు ఊరేగింపులకు,ర్యాలీలకు అనుమతి లేదని, బాణాసంచా కాల్చడం, డీజేలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు, సిఐ పి ఎన్ డి ప్రసాద్,ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## సర్పంచ్ గా గెలిపించండి ప్రజలకు అండగా ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి పరుస్తా

**కల్లూరు డిసెంబర్ 13(జనంసాక్షి)..** 17వ తేదీన జరిగే సర్పంచ్ ఎన్నికల్లో టిడిపి బిఆర్ఎస్ ఉమ్మడిఅభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ప్రజలు ఆదరించి యజ్ఞ నారాయణపురం పంచాయతీ సర్పంచిగా గెలిపించాలని కంచ పోగు సుజాత గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ విస్తృతంగా ఎన్నికల ప్రచారం



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె బిఆర్ఎస్ టిడిపి నాయకులు మద్దతుదారులతో కలిసి మాట్లాడారు. యజ్ఞ నారాయణపురం ఎస్సీ మహిళ అభ్యర్థులకు పోటీ చేసే అవకాశం వచ్చిన దృష్ట్యా తాను బిఆర్ఎస్ తరఫున మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆశీస్సులతో టిడిపి నాయకుల ప్రోత్సాహంతో ఎన్నికలలో పోటీ చేస్తున్నానని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో మాజీ ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు కోట్లాది రూపాయలతో చేపట్టడం జరిగిందని తెలిపారు. సర్పంచ్ అభ్యర్థిగా తనను గెలిపిస్తే ప్రజలకు నిరంతరం అండగా ఉంటూ సమస్యల పరిష్కారం , గ్రామ పంచాయతీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఓటర్లు తనను ఆదరించి సర్పంచ్ అభ్యర్థిగా తనతోపాటు వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులను తమ అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కంచె పోగు వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ టిఆర్ఎస్ నాయకులు రావి సూర్యనారాయణ, పువ్వాళ్ళ హనుమంతరావు, తూము రామారావు తుద్దేటి మారేశ్వరరావు కంచ పోగు కుటుంబరావు, సామినేని శ్రీనివాసరావు ఆళ్ల రమేష్, ఇంజమ్ వంశీ ,తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

○ అధికారులతో కలిసి సమన్వయంతో పని చేయాలి : జిల్లా ఎస్పి నరసింహులి




**పెన్ పహాడ్ డిసెంబర్ 13 (జనంసాక్షి) :** నేడు జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలని అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేయాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ కే నరసింహ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నేడు మండలంలోని 29 గ్రామపంచాయతీలో 29 పంచాయతీలకు, 256 వార్డులకు,రెండవ విడత గ్రామపంచాయితీ ఎన్నికలు నిర్వహిస్తుండగా విధులకు హాజరుకానున్న పోలీస్ సిబ్బందికి ప్రత్యేక సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి జిల్లా ఎస్పి ముఖ్య అతిధిగా హాజరై సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు సిబ్బంది అంత ఒకే జట్టుగా పని చేయాలని ఇతర శాఖ అధికారులతో ఎన్నికల నిర్వహణలో సమన్వయంతో ఉండాలని సూచించారు. స్ట్రైకింగ్ ఫోర్స్, రూట్ మొబైల్స్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి పోలింగ్ కేంద్రాల సిబ్బందికి సహాయ సహకారాలు అందించాలని కోరారు, అనుకోకుండా జరిగే సంఘటనలపై వేగంగా స్పందించాలని సూచించారు. పారదర్శకంగా ఎన్నికలు ప్రశాంతంగా జరగేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరగడం అత్యంత ముఖ్యమని,అందుకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని కోరారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమగ్ర సమన్వయం, అవసరమని పేర్కొన్నారు. విధులు పూర్తయ్యే వరకు కేటాయించిన విధులు, ప్రాంతాలు వదలకూడదని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను క్రమపద్ధతిలో ఉండేలా చూడాలని అనుమతిలేని వ్యక్తులను ఓటరు కానీ వారిని పరిసరాల్లోకి రానివ్వోద్దని,100-200 మీటర్ల పరిధిలో ఆంక్షలు పటిష్టంగా అమలు చేయాలని అన్నారు ఓటర్లు సెల్ ఫోన్స్,ఎలక్ట్రానిక్ వస్తులు ఏమనా వెంట తెస్తున్నారా అనేదానిపై నిఘా ఉంచాలని అన్నారు లెక్కింపు ప్రక్రియ సమయంలో అప్రమత్తంగా ఉండి వార్డుల వారీగా అభ్యర్థులను లెక్కింపు కేంద్రం నుండి కొద్ది దూరం కుర్చోబెట్టాలని లెక్కింపు జరిగే వార్డుల అభ్యర్థులను సర్పంచ్ అభ్యర్థులను,అనుమతి కలిగిన ఏజెంట్లను మాత్రమే లోనికి అనుమతించాలని ఎన్నికల అధికారుల సూచనలు పాటించాలని తెలిపారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి 1500 మంది సిబ్బందితో రెండవ విడత ఎన్నికలకు ఐదు అంచెల పోలీస్ భద్రత

**విజయోత్సవ ర్యాలీలకు బాణాసంచాకు,డీజేలకు అనుమతి లేదు**

రెండో విడత ఎన్నికలు జరిగే మండలాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఓటర్లకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న చివ్వెంల, పెనపహాడ్, మోతే, మునగాల, నడిగూడెం, అనంతగిరి, కోదాడ, చిలుకూరు మండలాలపై అత్యంత నిఘా ఉంచామని ఎస్పి తెలిపారు ఓటర్లు కాని వారు ఈ ఎనిమిది %శ్రీ%మండలాల్లో ఉండకూడదని కోరారు అపోహలు సృష్టించకుండా,తప్పుడు సమాచారం ప్రచారం చేయకుండా ఉండాలని, సోషల్ మీడియాపై జిల్లా పోలీస్ శాఖ నిశిత పరిశీలన ఉన్నదని ఎవరైనా ఎన్నికల విధానానికి ఆటంకం కలిగించేలా ప్రవర్తించిన తప్పుడు సమాచారం ప్రచారం చేసిన అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని 1500 మంది పోలీస్ సిబ్బందితో ఎన్నికలకు ఐదు అంచల పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు,పోలింగ్ బూతుల వద్ద,పోలింగ్ లొకేషన్ ల వద్ద, 100 మీటర్ల పరిధి,200 మీటర్ల పరిధిలో, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, ఎన్నికల నియమావళి అమలు టీమ్స్, రూట్ మొబైల్ సిబ్బంది విధులు నిర్వహిస్తారని తెలిపారు గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ఆన్లైన్ వెబ్ కాస్టింగ్ ఉంటుందని ఆన్లైన్ ద్వారా ఈ కేంద్రాలలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని అన్నారు సీసీ కెమెరాలు, కెమెరాలతో ఎన్నికలను క్షణ?ంగా పరిశీలించడం జరుగుతుందని అన్నారు.

**ఓటర్లకు,అభ్యర్థులకు సూచనలు**

మీ పేరు తాజా ఓటర్ జాబితాలో ఉన్నదా,లేదా నిర్ధారించుకోవాలని పోలింగ్ సెంటర్ కు సెల్ ఫోన్స్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు,మంట ప్రేరేపిత వస్తువు తేవోద్దని సెల్ఫీలు దిగవద్దని మీ పోలింగ్ స్టేషన్ వివరాలు ముందుగానే చూసుకోవాలని పోలింగ్ రోజున ఎన్నికల సంఘం సూచించిన18 రకాల గుర్తింపు కార్డుల్లో ఒకటైనా గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని తెలియని వ్యక్తులకు ఓటర్ ఐడి, లేదా ఓటర్ స్లిప్ ఇవ్వొద్దని రహస్య పద్ధతిలో ఓటు వెయ్యాలని ఫలానా గుర్తుకు ఓటు వేశానని బయటకు చెప్పవద్దని కార్యకర్తలు,అభ్యర్థులు ఓటరు స్లిప్స్ పంచవద్దని,పోలింగ్ కేంద్రంలో క్యూలైన్లో నిలబడి మీ యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని సిబ్బంది సూచనలు పాటించాలని పోలింగ్ కేంద్రం వద్ద ప్రచారం చేయవద్దని పోలింగ్ కేంద్రం ఆవరణంలో బయట 100 మీటర్ల దూరం లోపల ఎవరైనా ప్రచారం చేసిన, బెదిరించిన, మభ్యపెట్టిన పోలీసు సిబ్బందికి తెలియజేయలని వికలాంగులను, వ ృద్ధులను, మహిళలను గౌరవించాలని వారు త్వరగా ఓటు హక్కు వినియోగించుకునేలా అవకాశం కల్పించాలని వేరొక ఓటరు పేరు మీద ఓటు వేయడానికి ప్రయత్నించడం చట్టరీత్యా నేరమని దీనికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకోబడతాయని కౌంటర్ కేంద్రాల వద్ద గుమికూడదం చట్టరీత్యా అనుమతి లేదని అలాంటి వారిపై చర్యలు తీసుకోబడతాయని కౌంటింగ్ అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి తప్పనిసరని సౌండ్ సిస్టం, బాణాసంచా, వినియోగించడానికి అనుమతి లేదని తెలిపారు..

**బందోబస్తు సిబ్బంది**

**ఎన్నికల బందోబస్తుకు**

అదనపు ఎస్పీలు - ఇరువురు, డిఎస్పీ లు - 8మంది,ఇన్స్పెక్టర్ లు - 15మంది, సబ్ ఇన్స్పెక్టర్ లు - 50 మంది,అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ లు, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్, హోంగార్డు కలిపి 1500 మంది,ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో,ప్రత్యేక బలగాలు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, రూట్ మొబైల్స్ విధుల్లో ఉంటారని తెలిపారు... ఈ సమావేశంలో అదనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి, సీఐలు రాజశేఖర్, రామారావు, స్థానిక ఎస్సై కస్తాల గోపికృష్?, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు...

# మహిళలు వృద్ధులతో ఆత్మీయ పలకరింపు

## అవ్వా.. మీ ఓటు నాకే వెయ్యాలి : సర్పంచ్ అభ్యర్థి పసునూరి యుగేందర్ రెడ్డి

**కొండమల్లేపల్లి, డిసెంబర్ 13 (జనంసాక్షి):** కాంగ్రెస్, సిపిఐ పార్టీలు బలపరిచిన కొండమల్లేపల్లి సర్పంచ్ అభ్యర్థి పసునూరి యుగేందర్ రెడ్డి గ్రామంలోని వివిధ వార్డులలో గెలుపే లక్ష్యంగా విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అవ్వా.. మీ ఓటు టీవీ రిమోట్ గుర్తుపై వేయాలని వృద్ధులను ఆత్మీయంగా పలకరిస్తూ ప్రజలందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. గ్రామంలోని ఓటర్లు, మహిళలు, వృద్ధులు, యువకులు తేడా లేకుండా సర్పంచ్ అభ్యర్థి పసునూరి యుగేందర్ రెడ్డి ప్రచారానికి బ్రహ్మరథం పడుతూ దీవిస్తున్నారు. నిజాలు నిర్భయంగా చెప్పడం, గ్రామంలో ప్రజలకు అనేక సేవలు చేయడంలో ఆయనకు సాటి ఎవరూ లేరని గ్రామస్తులు చర్చించు కుంటున్నారు. బలమైన సామాజిక వర్గం, ప్రజల కోసం ఎంత దూరమైనా వెళ్లి సేవ చేసే గుణం, ఆపద సమయాలలో ఆదుకునే తత్వం, యువతలో వీరాభిమానం, నమ్ముకున్న వాళ్లకు న్యాయం చేసే గుణం, అధికార పార్టీ వ్యక్తి గెలిస్తే గ్రామం మరింత అభివృద్ధి చెందుతుంది అని ప్రజల్లో బలమైన నమ్మకం ఉండడమే పసునూరి యుగేందర్ రెడ్డి సర్పంచుగా కచ్చితంగా గెలుస్తారని ప్రజలు నమ్ముతున్నారు. గ్రామంలోని సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉన్న వ్యక్తి గ్రామ సర్పంచుగా గెలిపించుకుంటే గ్రామంలో అభివృద్ధి జరుగుతుందని ప్రజలు గ్రహిస్తున్నారు. ప్రచారంలో భాగంగా తనకు అవకాశం కల్పించి సర్పంచుగా ఎన్నుకుంటే గ్రామంలో ప్రజలకు కావాల్సిన అన్ని సౌకర్యాలను నెరవేరుస్తానన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి పసునూరి యుగేందర్ రెడ్డి మాట్లాడుతూ మనందరి ప్రియతమ నేత దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ సహకారంతో గ్రామంలో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కరిస్తానన్నారు. టీవీ రిమోట్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను వేడుకున్నారు. కొండమల్లేపల్లి గ్రామ ప్రజలు అభివృద్ధి చేసేందుకు అధికార పార్టీకి అవకాశం ఇస్తే అభివృద్ధికి అడుగులు పడతాయని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో టీవీ రిమోట్ గుర్తుపై ఓటెయ్యండి ఐదేళ్ల గ్రామ అభివృద్ధి సేవకుడిగా పని చేస్తానన్నారు. ప్రజల ఆశలు వమ్ము



చేయకుండా ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ సమిష్టి కృషితో మనస్సాక్షిగా గ్రామ అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తా నన్నారు. నాతోపాటు వార్డు సభ్యులను కూడా భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్ మహాశయులను వేడుకున్నారు. ప్రచారంలో ఆయన గడపగడపకు తిరుగుతూ ప్రజలందరి ఆశీర్వాదాలు పొందుతున్నారు. ఆయన ప్రచారంలో వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, వృద్ధులు, మహిళలు, యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివి

## కన్నెగుండ్ల ఆంజనేయులు కి శ్రద్ధాంజలి ఘటిస్తున్న హుజూర్ నగర్ కాంగ్రెస్ నాయకులు



**హుజూర్ నగర్, డిసెంబర్ 13 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీకి కన్నెగుండ్ల ఆంజనేయులు చేసిన సేవలు మరువలేనివని హుజూర్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఇటీవల మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కన్నెగుండ్ల ఆంజనేయులు సంతాప సభ కార్యక్రమం హుజూర్ నగర్ పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి సత్రంలో జరిగింది. పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మౌనం పాటించి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. శనివారం ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కన్నెగుండ్ల ఆంజనేయులు చేసిన సేవలు జ్ఞాపకం చేసుకొన్నారు. ఆయన కుటుంబానికి అన్నివేళలా కాంగ్రెస్ పార్టీ అండదండలుగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్, హుజూర్నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, పీసీసీ జనరల్ సెక్రెటరీ ఇదుపుగంటి సుబ్బారావు, సొసైటీ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ కుమార్ దేశ్ముఖ్, మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గొట్టె రామయ్య, మాజీ జెడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వెనుకబడిన కొయ్యలగూడెంను అన్ని విధాల అభివృద్ధి చేస్తా

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మాచర్ల ప్రమీల సంతోష్ కుమార్

**చౌటుప్పల్ డిసెంబర్ 13 (జనంసాక్షి):** వెనుకబడిన కొయ్యలగూడెం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మాచర్ల ప్రమీల సంతోష్ కుమార్ అన్నారు. కొయ్యలగూడెం గ్రామంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మోగుదాల రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం బ్యాటు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామంలో గడపగడప తిరుగుతూ.. ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొయ్యలగూడెం గ్రామంలో ఏడు సంవత్సరముల నుండి స్థానిక ఎన్నికలు లేకపోవడంతో గ్రామంలో అభివృద్ధి పూర్తిగా కుంటుబడిపోయిందని అన్నారు. ప్రచారంలో ప్రజల స్పందన చూస్తుంటే మాచర్ల ప్రమీలను అత్యధిక మెజారిటీతో గెలిపించేటట్లు స్పష్టంగా అర్థమవుతుందని దీమా వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు బ్యాట్ గుర్తుపై ఓటు వేసి మాచర్ల ప్రమీలను గెలిపించినట్లయితే మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామంలో మౌలిక సదుపాయాలతో పాటు మరింత అభివృద్ధి జరుగుతుందని గ్రామ ప్రజలకు సూచించారు.కాంగ్రెస్ తోనే పల్లె ప్రగతి సాధ్యం అవుతుందని ప్రజలకు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నదని అన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే లక్షల కోట్లు దోచుకొని రాష్ట్రాన్ని అప్పులకుంపటిలోకి నెట్టారని, పది సంవత్సరాల పాలనలో ఒక్క రేషన్ కార్డు, ఇండ్లు లేని పేదలకు ఒక్క ఇల్లు ఇవ్వలేదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల పాలనలో రైతులకు 2 లక్షల రుణ మాఫీ,సాగు నీటి కాల్వల అభివృద్ధి, రేషన్ కార్డులు,



ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు పథకం లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలుచేస్తుందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలని అలాంటి గ్రామాలు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి చెందుతాయని, కావున ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు. కొయ్యలగూడెం గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి మాచర్ల ప్రమీల సంతోష్ కుమార్ బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అత్యధికం మెజార్టీతో గెలిపించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని గ్రామ ప్రజలను కోరారు. పేరుకుపోయి ఉన్నాయని, గ్రామంలో ఎన్ని సమస్యలు ఉన్నా కూడా వాటన్నిటిని పరిష్కరించేందుకు నేను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. తమ పబ్బం గడుపుకోవడానికి పోటీ చేయడం లేదని, ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు తీర్చడానికి పోటీ చేస్తున్నానని తెలిపారు. ప్రజలు ఒక్కసారి నన్ను ఆశీర్వదించి బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే మునుగోడు ఎమ్మెల్యే రాజన్న ఆశీర్వాదంతో గ్రామాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామంలో ఏ వీధికి వెళ్లి ప్రచారం నిర్వహించిన ప్రజలు బ్రహ్మరథం పడుతుండడం చూస్తుంటే కచ్చితంగా కొయ్యలగూడెం గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అర్థమవుతుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కొయ్యలగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జులు గోశిక రవి, కానుగుల వెంకటయ్య, పాల్గొన్నారు.



# ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

## ఎస్పీ కె.నరసింహ

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** మోతె మండలం సిరికొండ గ్రామంలో పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ కె.నరసింహ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నియమ నిబంధనలు, ఆంక్షలు అమలు చేయాలని తెలిపారు.లెక్కింపు ప్రక్రియ సమయంలో తప్పుడు సమాచారం వెళ్లకుండా అభ్యర్థులను లెక్కింపు ప్రారంభంలోనే కూర్చోబెట్టుకోవాలని సూచించారు.గ్రామాలలో ప్రశాంత ఎన్నికలకు ప్రజలు సహకరించాలని,వర్గ వివాదాలకు పోవద్దని, గొడవలు తగాదాలు పెట్టుకోవద్దని కోరారు. ప్రజాస్వామ్య దేశంలో ఓట్లు పండుగలా నిర్వహించుకోవాలని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులంతా ఒక ఊరు వారే ఉంటారు కాబట్టి కలిసిమెలిసి ఉండాలని తెలిపారు.యువత ఆదర్శంగా ఉండాలని అన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు వరుస క్రమంలో వెళ్లాలని అన్నారు. ఎన్నికల అధికారులకు,పోలీసు సిబ్బందికి ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. ఎన్నికల ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడానికి అనుమతి లేదని తెలిపారు.అనంతరం గ్రామంలో పోలీస్ సిబ్బందితో కలిసి కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, మోతె ఎస్ఐ అజయ్, ఎస్ఐ సైదులు, ఆర్మడ్ ఎస్ఐలు అశోక్, సాయిరాం, సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసి చూపిస్తా వ్యక్తిత్వాన్ని గమనించి గెలిపించండి

**❑ ఆశీర్వదించి ఓటు వేయండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాను ❑ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి కోట్ల జగదీష్ పటేల్**





**కొండమల్లేపల్లి, డిసెంబర్ 13 (జనంసాక్షి):** నమ్ముకున్న పార్టీ అవకాశం ఇవ్వకపోయినా, అడుగడుగునా పార్టీ పరంగా కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నా, మన అనుకున్న వాళ్లు దూరంగా ఉన్నా మొక్కవోని దీక్షతో ప్రజాసేవ చేయాలనే సంకల్పం, అభివృద్ధి చేయాలనే ఆకాంక్ష తప్ప తమకు ఎలాంటి స్వార్థపూరిత లక్ష్యాలు లేవని ఆశీర్వదించి అవకాశమిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని కొండమల్లేపల్లి స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి కోట్ల జగదీష్ పటేల్ అన్నారు. లేడీ పర్సు గుర్తుపై పోటీ చేస్తున్న కోట్ల జగదీష్ పటేల్ తన ప్రచారంలో ముందున్నారు. గ్రామంలోని అన్ని వార్డులలో ఉన్న ఓటర్లను కలుస్తూ లేడీ పర్సు గుర్తుకు ఓటు వేయాలని గ్రామ ప్రజలను విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి కోట్ల జగదీష్ పటేల్ మాట్లాడుతూ ఆర్థిక వ్యవస్థకు, సంస్కృతికి గ్రామాలే పునాదన్నారు. గ్రామాలు బలంగా ఉంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని గ్రామాల అభివృద్ధే దేశాభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామాలలో మౌలిక వసతులు కల్పన, అభివృద్ధి జరిగినప్పుడే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. గ్రామానికి పట్టుకొమ్మలు సర్పంచులే. గ్రామ అభివృద్ధి, సంక్షేమానికి సర్పంచ్ అనే వ్యక్తి వెన్నెముక లాంటి వారని అన్నారు. సర్పంచ్ లాంటి బాధ్యతగల పదవిని అర్హత, వ్యక్తిత్వాన్ని చూసి గెలిపించాలన్నారు. ప్రజలందరి ఆశీర్వాదంతో కొండమల్లేపల్లి గ్రామ సర్పంచుగా అవకాశం కల్పిస్తే గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత, మంచి నీరు, పారిశుధ్యం, విద్యుత్, సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ట్రాఫిక్ సమస్యలు, ప్రతి వార్డులో సిసి కెమెరాల ఏర్పాటు, కోతులు, పందులు, కుక్కలు బెడదల నివారణ చర్యలతోపాటు ప్రజలందరికీ అవసర మయ్యే ప్రజా పాలనను అమలు చేస్తానన్నారు. ఆశతో ఉన్నవారికి అవకాశం ఇస్తే దోచుకుంటారని ఆలోచనతో ఉన్నవారికి అధికారం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తారన్నారు. కొండమల్లేపల్లి గ్రామాభివృద్ధి ఉద్దేశంతో ప్రజలు ఆశీర్వదించి సర్పంచుగా గెలిపిస్తే అన్ని రంగాల్లో ముందుండి మీ సమస్యలే నా కుటుంబ సమస్యలుగా భావించి నిరంతరం ప్రజా సేవ కొరకు కృషి చేస్తానన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అనుకూలంగా సేవలు అందిస్తానని కుల మత జాతి విభేదాలు లేకుండా అందరిని సమాన దృక్పథంతో ప్రతి ఒక్కరినీ గౌరవిస్తూ సుపరిపాలనను అందిస్తానన్నారు. స్వార్థ రాజకీయాలకు తావు లేకుండా నిస్వార్థమైన సేవలు అందిస్తానన్నారు. సర్పంచుగా గెలిపించి ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని గ్రామ ప్రజలకు, ఓటర్ మహాశయులను కోరారు. విద్యా, ఉద్యోగ, వ్యాపారస్తులు, బహుజన ప్రజలందరూ విజ్ఞతతో ఆలోచించి మీ అమూల్యమైన ఓటును లేడీ పర్సు గుర్తుపై వేసి గెలిపించగలరని విజ్ఞప్తి చేశారు.



# కేటీఎస్‌లో నో బ్యాగ్ డే




**దేవరకొండ, డిసెంబర్ 13 (జనంసాక్షి)** దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారం నో బ్యాగ్ డే ను ఘనంగా ప్రారంభించారు. పాఠశాలలలో పిల్లల మంచి భవిష్యత్తు కోసం, పిల్లలపై ఒత్తిడి తగ్గించడం కోసం ఇకపై తమ పాఠశాలలో ప్రతి నెల నాలుగవ శనివారం రోజు నో బ్యాగ్ డే" అనే కొత్త కార్యక్రమాన్ని అమలు చేస్తామని కస్పాండెంట్ సిమర్ల రాజ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా పాఠశాల విద్యార్థుల పుస్తకాల భారాన్ని తగ్గించడం మాత్రమే కాకుండా నో బ్యాగ్ డే రోజున పలు కార్యకలాపాలను పిల్లల తోటి చేయించాలని నిర?యించామని ఇట్టి నిర?యం పై విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. విద్యార్థులను మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడానికి, వారిలోని సృజనాత్మకతను మరింత పెంచడానికి, క్షేత్రస్థాయి సందర్శనలతో పిల్లలకు నాలెడ్జ్ పెంచడానికి నో బ్యాగ్ డే దుహదపడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నవీన్ గౌడ్,వైస్ ప్రిన్సిపల్ మొహమ్మద్ అన్వర్ హుస్సేన్ ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికలు పగడ్బందీగా నిర్వహించాలి

**లోటుపాట్లు లేకుండా సామాగ్రి పంపిణీ : జిల్లా అడిషనల్ కలెక్టర్ సీతారామరావు**

**పెన్ పహాడ్, డిసెంబర్ 13 (జనంసాక్షి):** రెండో విడత పంచాయతీ ఎన్నికలను పంచాయతీ సిబ్బంది పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ ఏ. సీతారామారావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సత్య గార్డెన్ లో రెండో విడత ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని శనివారం సందర్శించి మాట్లాడారు . పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు . ఏలాంటి లోటుపాట్లు లేకుండా పోలింగ్ సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందన్నారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ తీరు తెన్నులను పరిశీలించారు. మండలంలో 29 గ్రామపంచాయతీలో , 256 వార్డు గాను, నేడు నిర్వహించే ఎన్నికల్లోసర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నిక కాగానే ఉపసర్పంచ్ ఎన్నిక ప్రక్రియ వెంటనే నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు . ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని పోలీసులకు సూచించారు . ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ వేణుమాధవ్ ,మండల ప్రత్యేక అధికారి రాము,తహసిల్దార్ ధరావతులాలు నాయక్, ఎంపీడీవో ఏ జానయ్య, ఏవో అనిల్ కుమార్, ఎంపీఓలు రాజేశ్వర్, ఐబిపిఈ పిడమర్తి లింగయ్య, డాక్టర్ కిరణ్ కుమార్,ఏపీఓ రవి, సిబ్బంది పాల్గొన్నారు.

# పాత సూర్యాపేట గ్రామ సమగ్రాభివృద్ధికి కృషి



**సూర్యాపేట(జనంసాక్షి) :** పాత సూర్యాపేట గ్రామ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన ఆ గ్రామ సర్పంచ్ పాటి కరుణాకర్ రెడ్డి అన్నారు. గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికల్లో ఆయన గెలుపొందారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ గా గెలుపొందడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో కోతుల బెడద నివారణకు,లింక్ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు.గ్రామంలో మినీ గ్రంథాలయం ఏర్పాటుతో పాటు దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.గ్రామ ప్రజల సహకారంతో గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేలా పని చేస్తానని తెలిపారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ**



**కొండమల్లేపల్లి, డిసెంబర్ 13 (జనంసాక్షి):** గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ అన్నారు. మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొండమల్లేపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పసునూరి యుగేందర్ రెడ్డితో కలిసి మొదటి వార్డు, రెండవ వార్డు, మూడవ వార్డులలో ఉన్న ప్రజలు, వ్యాపార సంఘాల ముఖ్య నేతలతో కలిసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి పట్టుకొమ్మలాంటి సర్పంచుల వ్యవస్థను గత బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. గ్రామ అభివృద్ధి కోసం సేవలు చేసిన సర్పంచులు గత ప్రభుత్వంలో బిల్లులురాక ఆత్మహత్యలు చేసుకున్న సందరాలు ఉన్నాయన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో కనీసం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల పాలనలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ, సాగును నీటీ, కాలువల అభివృద్ధి, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు ఉచిత కరెంటు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు ప్రాజెక్టుల పునర్నిర్మాణాలు లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. కొండమల్లేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పసునూరి యుగేందర్ రెడ్డిని గెలిపిస్తే గ్రామం మరింత అభివృద్ధిలో ముందుకు వెళుతుందన్నారు. కాంగ్రెస్ పాలన ఇంకా మూడేళ్లు ఉన్నందున ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఎలాంటి కల్మషం, స్వార్థం లేని యువకుడు పసునూరి యుగేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు. వారివెంట దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, మాజీ జడ్పిటిసి పసునూరి సరస్వతమ్మ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, బూడిద మంజుల మల్లేష్ యాదవ్, ఎలిమినేటి సాయి, ముచ్చర్ల మాధవి కరుణాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, బూడిద వెంకటయ్య, నగేష్, మారయ్య, కామిశెట్టి శ్రీనివాస్, ఆకుతోట లక్ష్మీనారాయణ, బొడ్డుపల్లి శంకర్, వెంకట్ రెడ్డి, డాక్టర్ యాదయ్య, బచ్చు వెంకటేశ్వర్లు, బూరుగు శ్రీకాంత్, నీలా విజయ్, శివ శంకర్, జయశంకర్, సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల ముఖ్యనేతలు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.



# గ్రామ అభివృద్ధిలో పోటీపడి మంచి సర్పంచులుగా పేరు తెచ్చుకోండి

## మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి




**బూర్గంపహాడ్ డిసెంబర్ 13 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రామ అభివ ృద్ధిలో పోటీపడి మంచి సర్పంచులుగా పేరు తెచ్చుకోవాలని మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన బూర్గంపహాడ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 13 పంచాయతీలలో గెలుపొందిన సర్పంచుల సన్మాన కార్యక్రమం ఆ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృషా రెడ్డి అధ్యక్షతన శనివారం మండల పరిధిలోని పుష్కర వాహనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలనలో ఇప్పటికే పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని ప్రతి గ్రామంలో సంక్షేమ పథకాలు అభివ ృద్ధి 22 నెలల్లో చేసి స్థానిక ఎన్నికలకు వెళ్ళామని అన్నారు. బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా ఉన్న పద్దెనిమిది పంచాయతీలలో ఐదు పంచాయతీలను ఏకగ్రీవము చేసుకున్న ఘనత మన ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన అన్నారు. గతంలో ఎప్పుడూ కూడా ఏకగ్రీవం కాలేదని గుర్తు చేశారు. మిగిలిన 13 పంచాయతీలలో నిర్వహించిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ రెండు పంచాయతీలు మినహా మిగిలిన అన్ని పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలు బలపరిచిన అభ్యర్థులను పోటీలో నిలిచారని మిగిలిన రెండు పంచాయతీ లైన మోతే కోయగూడెం మన మిత్రపక్షమైన టిడిపి బలపరిచిన అభ్యర్థులను పోటీలో నిలుపేమని పేర్కొన్నారు. కాగా నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రెండు వర్గాలు మనకు మనమే పోటీపడి చరిత్రలో కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా ఉన్న నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో వర్గాలుగా విడిపోయి పోటీ చేయడం తో అది టిఆర్ఎస్ పార్టీకి గెలుచుకోవడం మన అనైక్యతకు నిదర్శనం అని భవిష్యత్తులో ఎటువంటి వర్గాలకు అవకాశం లేకుండా అందరం ఐక్యతగా పనిచేయాలని నియోజకవర్గ శాసన సభ్యులు వెంకటేశ్వర్లు నియోజకవర్గ అభివ ృద్ధికి ఇప్పటికే కొన్ని కోట్ల రూపాయల నిధులను కేటాయించారని గుర్తు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మన నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తారని ఆయన ద్వారా కూడా మన గ్రామాలలో అభివ ృద్ధి పనులకు నిధులను తెప్పించుకోవచ్చు అని అన్నారు. మన మండలంలో ప్రభుత్వం నుంచి వచ్చే తక్కువ నిధులు వచ్చే గ్రామ పంచాయతీలలో సారపాక గ్రామపంచాయతీ సర్పంచ్ కిషోర్ స్థానిక ఐటిసి సిఎస్ఆర్ నిధుల ద్వారా అభివ ృద్ధి పనులకు సహకరించా విధంగా ప్రయత్నించాలని కోరారు. అంతకుముందు పలువురు సర్పంచులు పరిచయం చేసుకున్నారు గ్రామాల అభివ ృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని గ్రామస్తులు తమపై నమ్మకంతో గెలిపించిన ప్రతి ఒక్కరికి క ృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాలైన టిడిపి, సిపిఐ, సిపిఎం నాయకులు మాట్లాడుతూ ఇదే విధమైనటువంటి మిత్రపక్షంగా ఉంటూ భవిష్యత్తులో ప్రతి ఎన్నికల్లో సమిష్టిగా క ృషిచేసి గెలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు మారం వెంకటేశ్వర రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ కన్వీనర్ మహమూద్ ఖాన్,టిడిపి రాష్ట్ర నాయకులు పోటు రంగారావు, మాజీ జెడ్పిటిసి బట్ట విజయ గాంధీ, టిఎన్టియుసి అధ్యక్షులు హరిప్రసాద్, ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి, టిఎన్టియుసి చైర్మన్ గల్లా నాగభూషయ, నూతన సర్పంచులు కిషోర్ నాయక్, బాదం వెంకటేశ్వర రెడ్డి,మంద నాగరాజు, తాటివాని, కుంజా కొం డమ్మ, బానోత్ నరసింహ, వర్స మంగమ్మ, బొర్ర సుభద్ర, బొల్లి నిరోషా, సురేందర్,పద్మ,శర్ప నాగమణి,తాటి లక్ష్మి, పలు పార్టీల చెందిన నాయకులు పలు గ్రామ పంచాయతీ లలో నూతనంగా ఎన్నికైన వాటి సభ్యులు పోటీ చేసి ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# కిలారు మనోహర్ ను అభినందించిన మల్లు నందిని

## మధిర క్యాంపు కార్యాలయంలో కలిసిన నూతన పాలక వర్గం



**చింతకాని, డిసెంబర్ 13(జనంసాక్షి)**
చింతకాని మండల కేంద్రం లోని గ్రామ పంచాయితీ కి నూతనంగా ఎన్నికైనా పాలక వర్గం శనివారం నాడు మధిర క్యాంపు కార్యాలయంలో తెలంగాణా రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్కను మర్యాద పూర్వకంగా కలిసిన చింతకాని సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కిలారు మనోహర్ బాబు మరియు ఉప సర్పంచ్ కోల ఉమ రాణి , వార్డు సభ్యులు.మల్లు నందిని విక్రమార్క నూతనంగా ఎన్నికైన పాలక వర్గం సభ్యులని శాలుతో సన్మానించి అభినందించి మాట్లాడుతూ చింతకాని మండల కేంద్ర గ్రామ పంచాయితీ అభివ ృద్ధికి అన్ని విధాలుగా సాయ సహకారాలు అందిస్తామని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ని అత్యధిక మెజారిటీ తో సర్పంచ్ స్థానాన్ని కైవసం చేసుకోవడం వల్ల చింతకాని లో పార్టీ ఎదుగు దాలకు మంచి వాతావరం ఏర్పడింది అని కిలారు మనోహర్ బాబు కి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కిలారు బాబూరావు,కోల ఉమ రాణి నాగేశ్వరరావు,షేక్ రహ్మతుల్లా, గంధసిరి లలిత,వేముల కొండలరావు,పొనుగోటి బాబు,మాతంగి నాగరాజు పాల్గొన్నారు.

# బెదిరింపు రాజకీయాలకు భయపడేది లేదు

## సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ



**గుండాల, డిసెంబరు 13 (జనంసాక్షి);**
గుండాల మండలంలో జరిగిన విలేకరుల సమావేశం లో న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు మధు మాట్లడుతూ గుండాల గ్రామ పంచాయతీ న్యూడెమోక్రసీ అభ్యర్థి కోరం సీతారాములు జగ్గాయి గూడెం గ్రామం లో ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో న్యూడెమోక్రసీ కీ మద్దత్తు పలికిన కాంగ్రెస్ నాయకుడు పొంబోయిన హరినాథ్ ను శు క్రవారం రాత్రి కాంగ్రెస్ నాయకులు కిడ్నాప్ చేయడం, న్యూడెమోక్రసీ పార్టీ కి ప్రచారం చేయద్దనీ బెదిరించడం అత్యంత అప్రజాస్వామిక చర్య అని దీనిని ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు అందరూ ఖండించాలని న్యూడేమోక్రసి రాష్ట్ర నాయకులు అవునూరి మధు అన్నారు.ప్రజల మద్దత్తు నూ పొందలేక ఓటమి భయం తోనే అధికార పార్టీ అనేక అప్రజాస్వామిక పద్ధతులకు, దౌర్జన్యం ల కూ పాల్పడుతున్నాదని దీనిని ప్రజలు గమనిస్తున్నారనీ అన్నారు.కిడ్నాప్ కూ పాల్పడిన వ్యక్తులపై తక్షణమే చట్ట పరమైన కేసు నమోదు చేయాలనీ, అరెస్ట్ చేయాలనీ, ఎన్నిక పోటీలో అనహర్హత వేటు వేయాలనీ అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్ని దౌర్జన్యలకు బెదిరింపులకూ పాల్పడిన ప్రజలు తిప్పి కొడతారని , విప్లవ ప్రజా రాజకీయ చైతన్యం కలిగిన ఆదివాసీ ప్రజానీకం ముందు అవన్నీ దిగిదుడుపే అని అన్నారు. ఎన్నికల అధికారులు పోలీస్ అధికారులు స్వేచ్ఛ గా ప్రజాస్వామ్యయూతంగ ఎన్నికలు జరిగే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమం లో న్యూడేమోక్రసి నాయకులు కోరం సీతారాములు, యాసారపు వెంకన్న, ఈసం కృష్ణ, ఈసం పాపరావు, బి ఆర్ యస్ నాయకులు తెల్లం భాస్కర్, గడ్డం వీరన్న, అరేం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా గుండాలలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం



**గుండాల, డిసెంబర్ 13 (జనంసాక్షి);**
గుండాల మండలం గుండాల గ్రామ పంచాయతీ లో ప్రచారం లో పాల్గొన్న మిత్ర పక్ష సిపిఐ పార్టీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు, పినపాక నియోజకవర్గ ఇంచార్జ్ సోమిరెడ్డి పుల్లారెడ్డి మరియు సర్పంచ్ అభ్యర్థి వాంకుడోత్ బీకోజీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రతీ పథకం పెద్ద ప్రజల అభ్యునతి కోసమే అని, అర్హులైన ప్రతీ ఒక్కరికి అందుతుంది అని, గ్రామ పంచాయతీ అభివృధి కోసం మా ప్రణాళిక అంటూ గ్రామ పంచాయతీ పరిధిలో బస్ స్టాండ్, టాయిలెట్ ల నిర్మాణం,క్రీడా మైదానం కి,నూతన గ్రామ పంచాయతీ భవన్ నిర్మాణానికి కృషి చేస్తానని ప్రభుత్వం సహకారంతో గ్రామ పంచాయతీ ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. ఉమ్మడి అభ్యర్థి వాంకుడోత్ బీకోజీ అని ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి అని అభ్యర్థించారు. ఈకార్యక్రమం లో సీనియర్ నాయకులు పొంబోయిన ముత్తయ్య, సిపిఐ గుండాల మండల కార్యదర్శి వాగబోయిన రమేష్ ,బచ్చలి రామయ్య, గడ్డం శ్రీను, అబ్దుల్ నాభి, ఖాశిం, వంకుడోతూ రమేష్, ఇస్రార్,గుర్రం పుష్పరాజ్,గడ్డం రాజేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాలోత్సవ్ లో గెలుపొందిన త్రివేణి విద్యార్థులు



**ఖమ్మం, (జనంసాక్షి):**
బోడేపూడి విజ్ఞాన కేంద్రం లో 10, 11 తారీఖులతో ఖమ్మం బాలోత్సవ్ వారు నిర్వ హించిన వివిధ పోటీలలో త్రివేణి విద్యారులు పాల్గొని, బహుమతులు సాధిం చారని త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ డా. వీరేంద్ర చౌదరి తెలిపారు. ఉపన్యాసం సీనియర్స్ విభాగంలో బి. హరిచందన రెండవ స్థానం శాస్త్రీయ నృత్యం – సీనియర్స్ విభాగంలో పి. సాయి. గీతిక –" రెండవ స్థానం; చిత్ర లేఖనం – సీనియర్స్ విభాగం తో టి. లోకేష్ సాయి– ప్రత్యేక బహుమతిని, గ్రూప్ సాంగ్ – సీనియర్స్ విభాగంలో నిత్య హాసిని; జెస్సి; యం. నిహారిక యని సిహెచ్. తేజస్విని లు పాల్గొని గెలు పొందారు. గెలు పొందిన విద్యార్థులను త్రివేణి – కృష్ణవేణి విద్యా సంస్థల అధి పతి వై. వేంకటేశ్వర రావు రావు, సి.ఆర్.బ మురళీ కృష్ణ, ప్రిన్సిపల్ పి. రాజేంద్ర ప్రసాది, కిడ్స్ ఇంచార్జి స్వప్న, అకడమిక్ ఇంచార్జి యం.డి. ముస్తఫా, ఐ.ఐ.టి ఇంచార్జి నయీమ్, క్యాంపస్ ఇంచార్జి చార్లెస్, ట్రాన్స్ పోర్ట్ ఇంచార్జి సందీప్, ఉపాధ్యాయినీ; ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

### జిల్లాస్థాయి బాలోత్సవ్‌లో

## స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థుల ప్రతిభ

**ఖమ్మం, (జనంసాక్షి):**
ఖమ్మం నగరంలోని శ్రీనగర్‌కాలనీలో గల స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ విద్యార్థులు , స్థానిక మంచికంటి భవన్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి బాలోత్సవం'2025 పోటీలలో అద్భుత ప్రతిభ కనబర్చారు. డిసెంబర్ 10, 11, 12 తేదీలలో నిర్వహించిన ఈ పోటీలలో విద్యార్థులు డ్రాయింగ్, శాస్త్రీయ నృత్యం, ఫ్యాన్సి డ్రస్?, స్పెల్'బి, వ్యాసరచన మొదలగు వివిధ అంశాలలో చురుకుగా పాల్గొని బహుమతులు పొందారు. స్పెల్'బి పోటీలో 9వ తరగతి విద్యార్థి ఎన్.భువనచంద్ర మరియు 8వ తరగతి విద్యార్థి డి.మణిదీప్ ద్వితీయ బహుమతి పొందారు. డ్రాయింగ్ పోటీలో ద్వితీయ బహుమతిని 5వ తరగతి విద్యార్థిని ఐ.సౌమ్యశ్రీ మరియు ఫోక్ డాన్స్ విభాగంలో తృతీయ బహుమతిని కె.కార్తిక, బి.నూతన, ఎన్. నాన్సీ, జి.లక్ష్మీలౌక్య, కె.ఆరాధ్య, ఎన్. జోషిత, పి. జస్విత, జె. శ్రీ అన్విత, యమ్. శాన్వీలు గెలుచుకున్నారు. రెజొనెన్స్ శ్రీనగర్ స్కూల్‌లో జరిగిన అభినందన సభలో పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు పాల్గొని విద్యార్థులను అభినందించారు. బాలోత్సవంలో ప్రతిభను చూపి బహుమతులు సాధించడం తమకెంతో ఆనందాన్ని కలిగింపజేసిందని తెలిపారు. రెజొనెన్స్‌లో విద్యతో పాటు సంపూర్ణ మూర్తిమత్వాన్ని అభివృద్ధి చేసి అన్ని రంగాలలో




విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలియజేసారు. పాఠశాలలో శాస్త్రీయ, సాంప్రదాయ నృత్యాలకు ప్రత్యేకమైన శిక్షకులచే విద్యార్థుల అభిరుచి మేరకు తర్ఫీదు ఇస్తున్నామని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ ఎంతో మందితో పోటీబడి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి బహుమతులు పొందిన విద్యార్థులను అభినందించి, ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వి.ఆర్.మురళీమోహన్ మరియు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీనివాసపురం స్థానికం హోరాహోరీ

○ఆశతో కాదు ఆశయంతో పని చేస్తాం ○యువత రాజకీయాల్లోకి రావాలి
○అన్ని వార్డుల్లో మౌలిక- వసతుల కల్పనకు కృషి ○ అసంపూర్తిగా ఉన్న నూతన గ్రామపంచాయతీని పూర్తి చేస్తాం
○ప్రభుత్వ, సహకారంతో ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతాం
○అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు- పెన్షన్లు మంజూరు చేయిస్తాం ○నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పిస్తాం
○గ్రామాభివృద్ధే మా ధ్యేయం : ఇండిపెండెంట్ సర్పంచి అభ్యర్థి కట్టా శ్రీనివాసరావు

**హుజూర్‌నగర్ రూరల్, డిసెంబర్ 13 (జనంసాక్షి):** ప్రజల ఆదరించి సర్పంచిగా అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని మండలం లోని శ్రీనివాసపురం గ్రామ ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి కట్టా శ్రీనివాసరావు అన్నారు. శనివారం గ్రామంలోని ప్రజలు,యువకులు మహిళా కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, అర్హులైన ప్రతి పేదవారికి ఇండ్లు మంజూరు చేయిస్తానని ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామం గా తీర్చిదిద్దుతామని, గ్రామంలో శాంతియుత వాతావరణం కల్పిస్తామని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందేలా చూస్తా మని, సర్పంచి గుర్తు కత్తెర కు, ఇండిపెండెంట్ అభ్యర్థుల గ్యాస్ పొయ్యి, గౌను గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో కట్టా సతీష్ కుమార్, కట్టా గోపి, కట్టా కిరణ్,బాసా రామారావు, శాఖమూరి పాపారావు, జింకల వీరాంజనేయులు, దగ్గుపాటి నాగరాజు,సాదినేని రామారావు ఎరకల వీరనాగులు,గుంజా రామకృష్ణ, యంగళరెడ్డి సంజీవరెడ్డి,ఉద్దగిరి చిన,లింగయ్య, రచ్చా సంజీవగాంధీ,నకిరకంటి అప్పారావు,పోతబత్తిని క్రాంతి, గ్రామ ప్రజలు, యువకులు, మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గుండెపోటుతో సర్పంచ్ అభ్యర్థి మృతి

**కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వనగంటి లక్ష్మి గుండెపోటుతో తో మరణించడం జరిగింది నివాళులు అర్పించి 20,000ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా గ్రంధాలయం చైర్మన్ అవేస్ చిస్తీ**

**భువనగిరి రూరల్, డిసెంబర్ 13 (జనంసాక్షి):** భువనగిరి మండలం బస్వాపురం గ్రామంలో 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వనగంటి లక్ష్మి శనివారం ఉదయం గుండెపోటుత్తో తో మరణించడం జరిగింది. తెలిసిన వెంటనే జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి అక్కడికి వెళ్లి వారి పార్థివ దేహానికి నివాళు లు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి 20,000 రూపాయ లు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చిక్కుల వెంకటేశం, మాజీ ఎంపీపీ వెంకట స్వామి, మాజీ సర్పంచ్ ఉడుత సత్యనారాయణ, ఉడుత నరేష్, సాయి కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## ఆడబిడ్డగ వస్తున్న ఆదరించి గెలిపించండి

అన్నపురెడ్డిపల్లి డిసెంబర్ 13 (జనంసాక్షి) ఆడబిడ్డగా తొలిసారిగా మీ ఇంటికి వస్తున్న అంటు ప్రతి అడపడుచుకు బొట్టు పెట్టీ సాంప్రదాయ పద్ధతిలో ఓటర్లను ఆకర్షించారు పుచ్చకాయలు మంగతాయారు.మండల పరిధిలోని నర్సాపురం(రాజపురం)గ్రామ పంచాయితీలో 5 జనరల్ స్థానాలు వుండగా వాటిలో 6వ వార్డులో జనరల్ మహిళ స్థానంలో పుచ్చకాయలు మంగతాయారు పోటీ చేయడం అదే వార్డులో ఒకే సామాజిక వర్గం నుండి మరో మహిళ పోటీ పడుతున్నారు. పుచ్చకాయలు మంగతాయారు కాంగ్రెస్ అభ్యర్థిగా బిఆర్ఎస్ బలపరచడం ఆమె ఇందిరమ్మ కమిటీలో మహిళ సభ్యురాలుగా వుండటంతో గెలుపు ఆమె సొంతం కానుంది అని పలువురు ఓటర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తొలిసారిగా రాజకీయ అరంగ్రేటం చేయడంతో 60 నుండి 70 ఓట్లు మెజార్టీ సాధించి వీజయం సాధిస్తానని అని అన్నారు.గతంలో గ్రామంలో 26 ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వడంలో నా పాత్ర వుండటం చాల సంతోషంగా వుందని రానున్న కాలంలో మరింత మంది పేదవారి ఇంటి కల నెరవేరందుకు కృషి చేస్తానని భారీ మెజారిటీతో గౌను గుర్తుకు ఓటు వేసి వార్డు ఓటర్లు గెలిపించాలని కోరుకుంటున్నాను.



## ప్రజాపంథ పార్టీ అధ్వర్యంలో భారీ ర్యాలీ

**గుండాల, డిసెంబరు 13(జనం సాక్షి);**
గుండాల మండల కేంద్రంలో ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో ఈసం శ్రీను(శంకరన్న) ని గెలిపించాలని భారీ ర్యాలీ చేశారు. బహిరంగ సభ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు,మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ పాల్గొని మాట్లాడుతూప్రజా పంథా అభ్యర్థుల ను గెలిపించసిందిగా, ప్రజలకు సేవ చేసే అవకాశం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొమరం శాంతయ్య , ఈసం శంకరన్న, ఊకె బాబు , టీడీపీ నాయకులు తోలెం సాంబయ్య ,ఇల్లందుల అప్పారావు, నర్సింహులు తదితర పార్టీల నాయకులు పాల్గొన్నారు.




## రెండున్నర దశాబ్దాల కృషికి పురస్కారం

- ప్రియదర్శిని విద్యా సంస్థలకు హైయర్ ఎడ్యుకేషన్ ఎక్సెలెన్స్ అవార్డు..
- అవార్డు అందుకున్న ప్రియదర్శిని విద్యా సంస్థల అధినేత డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు..

**ఖమ్మం రూరల్, డిసెంబర్ 13 (జనంసాక్షి):**
దేశంలో విద్యా సంస్థలలో అత్యున్నత స్థాయికి చేరుకుని సమాజాన్ని ప్రభావితం చేస్తున్న సంస్థలను గుర్తించి వాటికి అరుదైన గౌరవం ఇస్తున్న విద్యా శిక్షణా రంగ సంస్థ ఎట్ టెక్ మరియు తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో 2024-2025 సంవత్సరానికి గాను హైయర్ ఎడ్యుకేషన్ ఎక్సెలెన్స్ అవార్డు ను ప్రియదర్శిని విద్యా సంస్థలకు ప్రకటించింది.. శనివారం హైదరాబాద్ హైటెక్స్ లో వైభవంగా జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును ప్రియదర్శిని విద్యా సంస్థల అధినేత డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబుకు అందించారు.తమ ఇరవై ఐదు సంవత్సరాల నిరంతర కృషికి, విద్యార్థిని విద్యార్థులను ఉన్నత విలువలతో తీర్చిదిద్దిన విధానాలకు దక్కిన గుర్తింపుగా తాము ఈ అవార్డును స్వీకరిస్తున్నా మని హర్షాన్ని వ్యక్తం చేశారు.గత రెండున్నర దశాబ్దాలుగా సంస్థ అభ్యున్నతికి దోహదం చేసిన తమ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, తల్లిదండ్రులు,పూర్వ విద్యార్థుల అండతోనే ఈ రోజు ఈ పురస్కారం లభించిందని వారికి కుడా ఈ పురస్కారంలో విశేష భాగం చెందు తుందన్నారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాల్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్స్ వి.రామారావు, నయీం పాషా, డైరెక్టర్ శ్రీ రామినేని. చలపతిరావు, అకడమిక్ డైరెక్టర్ యం.శివకుమార్,వివిధ విభాగాల కీళ్లు,హెచ్.ఓ.డిలు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తమ సంస్థ సాధించిన మైలురాయి కి ఆనందం వ్యక్తం చేశారు..



# అల్లినగరం లో టిడిపి గెలుపు తెలుగుదేశం విజయప్రస్తానానికి నాంది : డాక్టర్ వాసిరెడ్డి

**మధిర, డిసెంబర్ 13 (జనంసాక్షి):**
తెలుగుదేశం పార్టీ ప్రజల గుండెల్లో నిలిచి వుందనటానికి మొదటి విడత జరిగిన పంచాయితీ ఎన్నికల్లో అల్లినగరం, పెదగోపతి గ్రామపంచాయతీలను కైవసం చేసుకోవటమే నిదర్శనమని టిడిపి ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అల్లినగరం సర్పంచ్ గా ఎన్నికైన ఆవుల క ృష?కుమారి,ఎన్నికైన వార్డు సభ్యుల అభినందన సమావేశం, పట్టణ టిడిపి అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ రామనాథం మాట్లాడుతూ స్థానిక నాయకులు వాసిరెడ్డి ఉపేంద్ర, సూర్యదేవర హనుమంతరావు మరియు కార్యకర్తల క ృషి వల్లనే అల్లినగరం లో ఈ గెలుపు సాధ్యమైందని తెలుపుతూ గెలుపుకు సహకారం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులను, సర్పంచ్ ఆవుల క ృష?కుమారిని, గెలుపొందిన వార్డు సభ్యులను, మనసూర్తిగా అభినందించారు. దెందుకూరులో సర్పంచ్ గా పోటీచేసి 473 ఓట్లు సాధించి గట్టి పోటీ యిచ్చిన బొట్టా దేవయ్యను యిందుకు క ృషి చేసిన ఐతం వెంకటేశ్వరరావు, వలీ, కట్టా నరసింహారావు తదితర నాయకులను, కార్యకర్తలను అభినందించారు. రాబోయే యమ్ పిటిసి, జడ్ పిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో కలిసి వచ్చే పార్టీల సహకారంతో టిడిపి అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని ఈపంచాయితీ ఎన్నికలు సూర్తిగా తీసుకుని నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పోరాడాలని పార్టీని గెలుపు దిశగా నడిపించాలని పిలుపు నిచ్చారు. అల్లినగరం సర్పంచ్ ఆవుల క ృష?కుమారి దంపతులను, గెలుపొందిన వార్డు సభ్యులను, పుష్పగుచ్ఛరే, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు చేకూరి శేఖర్ బాబు, ఐటిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి వేమూరి సునీల్, మధిర రూరల్ టిడిపి అధ్యక్షుడు మార్నీడి పుల్లారావు, పట్టణ కార్యదర్శి చట్టు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు మేడా వెంకటేశ్వరరావు, పట్టణ టిడిపి మాజీ కార్యదర్శి చెరుకూరి క ృషా?రావు, వాసిరెడ్డి ఉపేంద్ర, సూర్యదేవర హనుమంతరావు, తేళ్ల శివకోటేశ్వరరావు, ఐతం వెంకటేశ్వరరావు, వలీ, దేవయ్య, కట్టా నరసింహారావు, గుర్రం సుబ్బారావు, ములకలపల్లి వినయ్, పాశం రామనాథం, రేళ్ల క ృష?వేణి, చిర్రా నాగమణి, చెన్నం స్వామి, ఆవుల నరసింహారావు, గోసు ఉమ, గోపాలరావు,కుర్రా పావని, నీరుకొండ శ్రీనివాసరావు, మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.






# సింగరేణిలో పోటీ నుండి తప్పకున్న బీఆర్ఎస్ అభ్యర్థి

## కాంగ్రెస్ రెబల్ అభ్యర్థికి మద్దతు

**కారేపల్లి, డిసెంబర్13(జనంసాక్షి) :**
సింగరేణి గ్రామపంచాయతీలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎస్.కె.గౌసుద్దీన్ ఎన్నికల రంగం నుండి తప్పుకున్నారు. సింగరేణి గ్రామపంచాయతీలో 8 మంది పోటీ పడుతున్నారు. వీరిలో కాంగ్రెస్ పార్టీ నుండి నల్గురు అభ్యర్థులు పోటీ పడుతున్నారు. వారిలో చెవుల చందు ఎన్నికల బరి నుండి తప్పుకోని ఎమ్మెల్యే ప్రకటించిన మేదరి వీరప్రతాఫ్‌కు మద్దతు ఇచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి గౌసుద్దీన్ కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి పొలగాని శ్రీనివాస్‌కు మద్దతుగా తాను పోటీ నుండి విరమిస్తున్నట్లు, బీఆర్ఎస్ పార్టీ కూడా పొలగాని శ్రీనివాస్‌కు మద్దతు ప్రకటిస్తున్నట్లు ప్రకటించారు. నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ స్థానిక పోరుకు పునాదులు వేసుకున్న గౌసుద్దీన్ స్థానిక పోరు నుండి తప్పుకోని కాంగ్రెస్ రెబల్ అభ్యర్థికి మద్దతు ప్రకటించటం చర్చానీశంగా ఉంది.



## గుగులోత్ శివరాం కిషోర్ నాయక్ విజయంలో

# ఐఎన్‌టిపిఏసి కీలక పాత్ర

**ఐఎన్‌టియుసి నాయకులను అభినందించిన ఎమ్మెల్యే పాయం..**



**బూర్గంపహాడ్ డిసెంబర్ 13 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎన్నికల్లో తమ పూర్తి మద్దతు తెలియజేసి, సారపాక కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గుగులోత్ శివరాం కిషోర్ నాయక్ విజయంలో కీలక పాత్ర పోషించిన ఐ ఎన్ టి యు సి నాయకులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అభినందించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల విజయంలో ఐ ఎన్ టి యు సి నాయకులు, కార్యకర్తల పాత్ర అపూర్వమని కొనియాడారు, ఈ విజయంలో వారి పాత్ర ఎంతో కీలకమైనదని కొనియాడారు. ఈ సందరరేగా కొత్తగా ఎన్నికైన సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు మారం వెంకటేశ్వర్ రెడ్డి, ఐటీసీ ఐఎన్టీయూసీ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోనె రామారావు, యారం. పిచ్చిరెడ్డి అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటు వేసి గెలిపించినందుకు నా జీవితాంతం మీకు రుణపడి ఉంటా..

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా..**

**మేటిచందాపురం సర్పంచ్ పదం రవి**



**మర్రిగూడ, డిసెంబర్ 13 (జనంసాక్షి)**
ఓటు వేసి గెలిపించినందుకు నా జీవితాంతం మీకు రుణపడి ఉంటానాన్ని మేటిచందాపురం సర్పంచ్ పదం రవి అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో తనకు ఓటేసి గెలిపించినందుకు మేటిచందాపురం, ఇందుర్తి గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివ ృద్ధి చేస్తానని అన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

**అందరికీ తలవంచుతా - తల ఎత్తుకునేలా అభివృద్ధి చేస్తా**

**సులానగర్ పంచాయతీ బిఆర్ఎస్ అభ్యర్థి గుగులోతు లక్ష్మా నాయక్**



**టేకులపల్లి,డిసెంబర్ 13(జనంసాక్షి):**
టేకులపల్లి మండలంలోని సులానగర్ గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థిగా 'బ్యాట్' గుర్తుతో పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గుగులోతు లక్ష్మా నాయక్ సులానగర్ పంచాయతీ ఓటర్లను అభ్యర్థించారు. తనకు కేటాయించిన 'బ్యాట్ 'గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. శనివారం గ్రామంలో ఇంటింటి ప్రచారం చేశారు. గ్రామంలోని సమస్యలన్నిటిని పరిష్కరిస్తానని, అందరికీ తలవంచే స్వభావం తనదని, చిన్న, పెద్ద అనే తేడా లేకుండా అలాంటి గర్వం లేకుండా ప్రతి ఒక్కరిని నవ్వుతూ పలకరించడమే తన నైజం అని, ప్రతి కుటుంబంలో ఎలాంటి సమస్యలు ఉన్న ఎన్నో పరిష్కరించానని అన్నారు. గ్రామ ప్రజలు తలెత్తుకునే విధంగా అభివ ృద్ధికి తోడ్పడుతూ సులానగర్ గ్రామ గౌరవాన్ని పెంచుతానన్నారు. గ్రామాభివ ృద్ధికి తోడ్పడి తలెత్తుకుని తిరుగుతా అన్నారు. 2006 సులానగర్ ఉమ్మడి గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ టిడిపి మద్దతుతో రాజకీయాల కతీతంగా గ్రామపంచాయతీ ఓటర్లు అందరి సహకారంతో ఆనాడు గ్రామ సర్పంచ్ గా గెలిపించారన్నారు. గ్రామాభివ ృద్ధి కోసం అధికార పార్టీ పాలకులతో, అధికారులతో సమస్యలను వారందరి ద ృష్టికి తీసుకువెళ్లి సమన్వయంతో గ్రామాభివ ృద్ధికి తోడ్పడ్డానన్నారు. ఆనాటి నుండి నేటి వరకు మాజీ సర్పంచ్ గా గ్రామ ప్రజలందరూ పెద్ద మనిషిగా గౌరవిస్తుంటారని, వారికి ఎలాంటి సమస్యలు ఉన్న చేదుడు,వాదోడుగా వారితో మమేకమై ఉండటమే అలవాటుగా తన జీవితంలో ఒక భాగం అన్నారు. నా వయస్సు కు ఈ ఒక్కసారి అవకాశం ఇస్తే మీ అందరి సహకారంతో గ్రామంలోని పొలాలకు వెళ్లే రహదారులు, అంతర్గత రహదారు లకు సైడ్ డ్రైనేజీలు, ముత్యాలమ్మ గుడి వరకు రహదారి ఏర్పాటు, బొడ్రాయి స్థలంలో చుట్టూ ఫ్లోరింగ్ చేయించి సుందరంగా తీర్చిదిద్దుతానని, శ్రీ ఆంజనేయస్వామి ఆలయం చుట్టూ ప్రహరీని నిర్మిస్తానని, మిషన్ భగీరథ త్రాగునీరుని ప్రతి ఇంటికి ప్రతిరోజు సక్రమంగా సరఫరా అయ్యే విధంగా చూస్తానన్నారు. వీధిలైట్లు, స్థానికంగా ఉన్న సమస్యలను, కోతుల బెడదను, కుక్కల బెడదను ప్రజలతో చర్చించి సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తానన్నారు. తన జీవితంలో చివరి అవకాశం గా గ్రామ అభివ ృద్ధికి తోడ్పడి మంచి పేరుతో చిరకాలం గా నిలవాలని ఆశయంతో మిమ్ములను అభ్యర్థిస్తు న్నానని, ప్రతి ఒక్కరూ ఆలోచించి తన బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల ని ప్రతి ఒక్కరిని అభ్యర్థిస్తున్నారు. గ్రామపంచాయతీ పరిధిలో మూడు అంగన్వాడి కేంద్రాలు ఉన్నప్పటికీ, తన హయాంలో నిర్మించిన అంగనవాడి భవనం నిరుపయోగంగా ఉంటుందని,ఉన్నటువంటి మూడు కేంద్రాలు అద్దె ఇళ్లల్లో, ఒకటి ప్రైమరీ పాఠశాలలో కొనసాగుతుందని,ఈ పదేళ్లలో గత పాలకులు అధికారంలో ఉన్నప్పటికీ నూతన భవనాల ఏర్పాటుకు క ృషి చేయలేదన్నారు. గ్రామపంచాయ తీలో రాష్ట్రవ్యాప్తంగా వచ్చే సంక్షేమ పథకాలే తప్ప, రైతులు కష్టాలు పడుతున్న రహదారులు అభివ ృద్ధికి ద ృష్టి సారించలేదన్నారు. తన దగ్గర డబ్బు లేదని, తన మనవరాలు పెళ్లే చేయలేకపోతు న్నారని, మా ముందు నిలబడగలిగే సత్తా ఉందా అంటూ ఎన్నో అవమానాలు, బెదిరింపులు,ఎగతాళి చేశారన్నారు. తన దగ్గర డబ్బు లేకున్నా మంచి మనస్సు ఉందని, సేవ చేయాలనే తపన ఉందని, ఓట్లు అభ్యర్థిస్తున్న సమయంలో ప్రతి ఒక్కరు ఆశీర్వదిస్తున్నారని అన్నారు. నేను గెలిస్తే, అది ప్రజల గెలుపుగా భావిస్తానని, అందరికీ సేవ చేస్తూ రుణం తీర్చుకుంటానన్నారు.

# వెనుకబడిన కొయ్యలగూడెంను అన్ని విధాల అభివృద్ధి చేస్తా

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మాచర్ల ప్రమీల సంతోష్ కుమార్



**చౌటుప్పల్ డిసెంబర్ 13 (జనంసాక్షి)**
వెనుకబడిన కొయ్యలగూడెం గ్రామాన్ని అన్ని విధాల అభివ ృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మాచర్ల ప్రమీల సంతోష్ కుమార్ అన్నారు. కొయ్యలగూడెం గ్రామంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మోగుదాల రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం బ్యాటు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామంలో గడపగడప తిరుగుతూ.. ప్రచారం నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ.. కొయ్యలగూడెం గ్రామంలో ఏడు సంవత్సరముల నుండి స్థానిక ఎన్నికలు లేకపోవడంతో గ్రామంలో అభివ ృద్ధి పూర్తిగా కుంటుబడిపోయిందని అన్నారు. ప్రచారంలో ప్రజల స్పందన చూస్తుంటే మాచర్ల ప్రమీలను అత్యధిక మెజారిటీతో గెలిపించేటట్లు స్పష్టంగా అర్థమవుతుందని దీమా వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు బ్యాట్ గుర్తుపై ఓటు వేసి మాచర్ల ప్రమీలను గెలిపించినట్లయితే మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామంలో మౌలిక సదుపాయాలతో పాటు మరింత అభివ ృద్ధి జరుగుతుందని గ్రామ ప్రజలకు సూచించారు. కొయ్యలగూడెం గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి మాచర్ల ప్రమీల సంతోష్ కుమార్ బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అత్యధికం మెజార్టీతో గెలిపించి గ్రామ అభివ ృద్ధికి సహకరించాలని గ్రామ ప్రజలను కోరారు. పేరుకుపోయి ఉన్నాయని, గ్రామంలో ఎన్ని సమస్యలు ఉన్నా కూడా వాటన్నిటిని పరిష్కరించేందుకు నేను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. తమ పబ్బం గడుపుకోవడానికి పోటీ చేయడం లేదని, ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు తీర్చడానికి పోటీ చేస్తున్నానని తెలిపారు. ప్రజలు ఒక్కసారి నన్ను ఆశీర్వదించి బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే మునుగోడు ఎమ్మెల్యే రాజన్న ఆశీర్వాదంతో గ్రామాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామంలో ఏ వీధికి వెళ్లి ప్రచారం నిర్వహించిన ప్రజలు బ్రహ్మరథం పడుతుండడం చూస్తుంటే కచ్చితంగా కొయ్యలగూడెం గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అర్థమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొయ్యలగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జులు గోశిక రవి, కానుగుల వెంకటయ్య, పాల్గొన్నారు.

# ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి చేస్తాము

## 3వ వార్డు అభ్యర్థి ముచ్చర్ల మాధవి కరుణాకర్



**కొండమల్లేపల్లి, డిసెంబర్ 13 (జనంసాక్షి):**
స్థానిక సంస్థల ఎన్నికల సందరరేగా కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ 3వ వార్డు అభ్యర్థి ముచ్చర్ల మాధవి కరుణాకర్ బరిలో నిలబడ్డారు. 3వ వార్డు ప్రజలందరూ గ్యాస్ పొయ్యి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి అభివ ృద్ధికి నాంది పలకాలని గెలుపే లక్ష్యంగా కడప గడపకు వెళ్లి విస్త ృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ 3వ వార్డులో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ఏ ఆపద వచ్చినా కంటికి రెప్పలాగా మా కుటుంబ సభ్యులుగా కాపాడు కుంటామని అన్నారు. 3వ వార్డులో సమస్యలన్నీ పరిష్కరించి కొండమల్లేపల్లి గ్రామంలో ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతా మన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంకా మూడేళ్లు అధికారంలో ఉంటున్నందున దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ సహకారంతో 3వ వార్డులో మరిన్ని నిధులు తీసుకువచ్చి మంచినీళ్లు, సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పరిశుభ్రత, విద్యుత్ లాంటి మౌలిక వసతులను ఏర్పాటు చేస్తామన్నారు. 3వ వార్డు ప్రజలు, మహిళలు, యువకులు ముందుండి గెలిపించి భారీ మెజార్టీ ఇవ్వాలని ఓటర్ మహాశయులను కోరారు. మూడవ వార్డు అభివ ృద్ధి కోసం ప్రజలకు నచ్చే విధంగా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతూ అభివృద్ధి చేసి చూపిస్తామని ప్రజలకు హామీ ఇస్తున్నారు.

# నిస్వార్థ సేవ చేయాలన్న పవిత్ర సంకల్పంతో బరిలో

## ఎస్.లింగోటం బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఢిల్లీ మాధవరెడ్డి



**చౌటుప్పల్, డిసెంబర్ 13 (జనంసాక్షి)**
ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నిస్వార్థ సేవ చేయాలన్న పవిత్ర సంకల్పంతో సర్పంచ్ బరిలో నిలిచిన తనను ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని సిపిఎం,బిజెపి పార్టీలు బలపర్చిన ఎస్.లింగోటం గ్రామ బిఆర్ఎస్. సర్పంచ్ అభ్యర్థి ఢిల్లీ మాధవరెడ్డి అన్నారు.గ్రామంలో శనివారం ప్రతి గడపకూ వెళ్లి ఓటర్లను కలుస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మౌలిక వసతులు,సమగ్రాభివ ృద్ధి కేవలం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాల వల్ల గ్రామీణ ప్రాంతాలు ఎలా లబ్ధి పొందాయో ప్రజలకు గుర్తు చేశారు.గ్రామ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి, కేవలం తాత్కాలిక ప్రయోజనాల కోసం కాకుండా, గ్రామాన్ని నిజంగా అభివ ృద్ధి చేయగల నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేయడంతో పాటు, ప్రతి విషయంలోనూ గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు. అందరి సహకారంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు క ృషి చేస్తానని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు తనను ఆదరించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# జ్ఞాపకాలు.. మధురం

## జేడీఏవీలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**కారేపల్లి, డిసెంబర్13(జనంసాక్షి) :**
కారేపల్లి మండలం మాధారం టౌన్ షిఫ్‌లోని జేడీఏవీ(జవహర్ దయాళ్అంగ్లో వేదిక్)స్కూల్‌లో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆపూర్వంగా సాగింది. 2001-02 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు పాతికేళ్ల అనంతరం కలుసుకోని తమ జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ మధురానుభూతిని పొందారు. వివిధ స్థాయిలో ఉన్న పూర్వ విద్యార్థులు ఒకేవేదికపై చేరుకోని తమ బంధాలు, తరగతి గతిలో చేసిన అల్లరి, చిలిపి పనులను పంచుకుంటూ సందడిచేశారు. తమ ఆనాటి గురువులను పుష్పగుచ్చాలు, మేళతాళాలతో సభాస్థలానికి తీసుకవచ్చి గురువుల ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. గురువులను ఘనంగా సన్మానించి మెమోంటోలను అందజేశారు. పాఠశాలలో ప్రస్తుతం 10వ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు చెన్నంగులగడ్డ ఆశ్రమ పాఠశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు బోయిన ముత్తయ్య ప్యాడ్లు,పెన్నులు,పరీక్ష సామాగ్రిని వితరన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి.నరసింహారావు, పూర్వ విద్యార్థులు పి.రమ్య, మధులత,పద్మజ,సునీల్, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేడేక్కుతున్న స్థానికం

- ౦మైకులతో మారుమోగుతున్న పల్లెలు
- ౦కాంగ్రెస్‌కు రెబల్స్ బెడద
- ౦రెబల్స్ సైతం ఎమ్మెల్యే పోటోతో ప్రచారం



**కారేపల్లి, డిసెంబర్ 13 (జనంసాక్షి) :**
పంచాయతీ ఎన్నికల ప్రచారంతో ముమ్మరంతో పల్లెలు రాజకీయం వేడేక్కుతుంది. ఎత్తులు పై ఎత్తులతో అభ్యర్థులు విచిత్రమైన పొత్తులతో సాగుతున్నారు. చిన్న పల్లెలో సైతం ప్రచారానికి ఆటో మైక్ ప్రచారానికి ప్రాముఖ్యత ఇస్తుండటంతో మైకులు హెూరుతో గ్రామాలు మారుమోగుతున్నాయి. మాస్ ప్రచారంతో పాటు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం సాగిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. పంచాయతీ శివారు గ్రామాల మధ్య ఐక్యత అనే నినాదంతో సర్పంచ్ పదవీ దక్కించుకోవటానికి అభ్యర్థులు తీవ్రప్రయత్నాలు సాగిస్తుండగా ప్రత్యార్థులు వాటిని గండి కొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ రెబల్స్ బెడదను ఎదుర్కొం టుంది. సర్పంచ్ అభ్యర్థిగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సూచించిన వ్యక్తి తో పాటు రెబల్స్ అభ్యర్థులు కూడా ఎమ్మెల్యే ఫోటోతో పాటు కాంగ్రెస్ నాయకులు పోటోలతా ప్రచారం చేస్తూ ఎన్నికల రంగాన్ని రక్తికట్టిస్తున్నారు. గాదెపాడు కేలోత్‌సూర్యకుమార్ అయితే కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ(ఎం), బీజేపీ మద్దతుతో అంటూ బ్యానర్లు, పోస్టర్లతో ప్రచారం సాగిస్తున్నాడు.

# సింగరేణి మండలంలో వైరా ఎమ్మెల్యే ప్రచారం

**కారేపల్లి, డిసెంబర్13(జనంసాక్షి) :**
సింగరేణి మండలం గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ మద్దతు దారుల గెలుపు కోసం వైరా ఎమ్మెల్మేయ మాలోత్ రాందాస్ నాయక్ శనివారం ప్రచారం నిర్వహించారు. చీమలపాడు. బాజుమల్లాయిగూడెం, పాటిమీదిగంపు, మాణిక్యారం, ఎర్రబోడు గ్రామాలలో ఎమ్మెల్యే ప్రచారం చేసారు. కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి బాటలు వేసుకోవాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు యడ్లపల్లి సంతోష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ప్రజల ఆశీర్వాదంతో గ్రామభివృద్ధిని సాధిస్తా

## పంతంగి గ్రామ బిజెపి సర్పంచ్ అభ్యర్థి బోయ ఇందిర సంజీవ



**చౌటుప్పల్ డిసెంబర్ 13 (జనంసాక్షి)**
గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తానని పంతంగి గ్రామ బీజేపీ సర్పంచ్ అభ్యర్థి బోయ ఇందిర సంజీవ అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందరరేగా మాట్లాడుతూ,తాగునీటి సమస్య, రోడ్ల నిర్మాణం, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు క ృషి చేస్తానన్నారు.ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతోనే బరిలో నిలిచానని తెలిపారు. గ్రామాభివ ృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యమవుతుందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ఆదరించి, ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆలోచించి గ్రామాలను అభివ ృద్ధి చేసే వారిని ఎన్నుకోవాలని సూచించారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివ ృద్ధి చేయడంతో పాటు, గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ అందరి సహకారంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు క ృషి చేస్తానని హామీ ఇచ్చారు.

